www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 26 ఏప్రిల్ 2025 5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

30లోగా ఇకెవైసి పూర్తి చేసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ఈనెల 30వ తేదీ లోగా ఇకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో రేషన్ కార్డుదారులకు పిలుపునిచ్చారు. ఇకెవైసి పూర్తిచేసుకుని నిరంతరాయంగా ప్రభుత్వ పథకాల లబ్ధిని, సంక్షేమాన్ని పొందాలన్నారు. రేషన్ షాపుల, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లు, డిప్యూటీ తహశీల్దారు, తహశీల్దార్లు, పౌర సరఫరాల అధికారి కార్యాలయాల్లో ఇకెవైసి చేయించుకునేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలు, 80 సంవత్సరాలు దాటిన వారికి ఇకెవైసి నుంచి మినహాయింపు ఉందన్నారు. రేషన్ కార్డు ఈకేవైసీ పెండింగ్ గడువుకు పట్టమని ఐదు రోజులే ఉందన్నారు. ఇకవైసి గడువు ఈనెల 30 వరకు పొడిగించారన్నారు. నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు.

రచ్చబండ రద్దుతో ప్రజల్లో నిరాశ

- సమస్యలు చెప్పుకునే అవకాశం లేక వెనుదిరిగిన ప్రజలు
- శంకుస్థాపనలకే పరిమితమైన డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

రచ్చబండ వేదిక

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

చాలాకాలం తర్వాత తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గానికి పవన్ కళ్యాణ్ వస్తుండడంతో అనేక సమస్యలను చెప్పుకుందామని స్థానిక ప్రజలు ఆశించారు. అయితే వారి నిరాశే మిగిలింది. పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తొలుత డిప్యూటీ సిఎం పర్యటన ఖరారైంది. శుక్రవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అయితే ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన 'రచ్చబండ' కార్యక్రమాన్ని అర్ధాంతరంగా రద్దు చేశారు. దాంతో వందలాదిమంది అర్జీదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

దేశం మొత్తం పిఠాపురం వైపు తిరిగి చూసేలా అభివృద్ధి చేస్తానని గతంలో పవన్ పలు సందర్భాల్లో ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే రకరకాల వస్తున్న డిప్యూటీ సిఎంకు సమస్యలు చెప్పుకుందామని అనేకమంది ఆశించారు. ఆయనకు చెప్పుకుంటే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకున్నారు. కానీ అందుకు భిన్నంగా రచ్చబండను రద్దు చేయడంతో ఆందోళన వ్యక్తం చేశారు. రచ్చబండ నిర్వహణకు తగినట్లుగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి సంబంధించి పలువురికి పాసులు కూడా అందజేశారు. దీంతో అనేకమంది తమ సమస్యలను విన్నవించుకునేందుకు సిద్ధ పడ్డారు. కానీ అనూహ్యంగా రచ్చబండ కార్యక్రమానికి పవన్ హాజరు కావడం లేదంటూ అధికారులు తెలపడంతో అటు జన సైనికులు, ఇటు స్థానిక ప్రజానీకం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

పవన్ పిఠాపురం ఎంఎల్‌ఎగా గెలుపొంది సంవత్సరం గడుస్తున్నా మూడు మండలాల్లో పూర్తిగా పర్యటించిన దాఖలాలు ఎక్కడా లేవు. రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తే అనేక ఏళ్లుగా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న ప్రజానీకం పవన్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని ఆశగా ఎదురు చూసినా నిరాశ తప్పలేదు. ఇప్పటికైనా ఆయన నియోజవర్గంలోని ప్రజలను కలిసి తమ గోడు వెళ్ళబుచుకునేందుకు సమయం ఇవ్వాలని పలువురు జన సైనికులు సైతం కోరుతున్నారు.

రెండు గంటలు ఆలస్యంగా పర్యటన

షెడ్యూల్ ప్రకారం రావాల్సిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు రెండు గంటల ఆలస్యంగా తన పర్యటన సాగించారు. దాంతో మండుటెండలో అనేకమంది తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు.

రోగులను అడ్డుకుంటున్న పోలీసులు

శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

యంత్రాంగం సైతం ఇబ్బందులు పడ్డారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు వైద్య సేవల కోసం వస్తుంటారు. అయితే ఒపి సేవలు సక్రమంగా నిర్వర్తించకపోవడంతో అనేకమంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. గర్భిణులు సైతం మండుటెండలో నడచి వెళ్లి వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉదయం 8 గంటల నుంచి పోలీసులు రోగులను కట్టడి చేయడంతో అనేకమంది వెనుదిరగాల్సి వచ్చింది. అత్యవసరమైన రోగులను తప్ప మిగిలిన అనుమతించలేదు. సాయంత్రం 5 గంటల తర్వాత రమ్మని పోలీసులు వారికి చెప్పడంతో పలువురు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసులతో వర్మ వాగ్వివాదం

పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా పోలీసుల తీరుపై టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్ఎన్.వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్మకు కాకినాడ ఎస్‌పి జి.బిందుమాధవ్‌కు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. స్థానిక అంబేద్కర్ భవన్‌లో మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణా కేంద్రంతో పాటు రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమం జరిగే స్థలం తక్కువగా ఉండడంతో నాయకుల్ని పోలీసులు నియంత్రించారు. ప్రాంగణంలోకి పార్టీ క్యాడర్‌కు అనుమతివ్వక పోవడంతో వర్మ అభ్యంతరం తెలిపారు. 'మాకు ఈ అవమానాలు ఏంటి? వెళ్ళిపోతాం' అని ఈ సందర్భంగా వర్మ వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరగబోయే కార్యక్రమానికి విఐపిలకు మాత్రమే ఎంట్రీ ఉంటుందని ఎస్‌పి సమాధానం చెప్పారు. దీంతో కొద్దిసేపు అక్కడ స్వల్ప వాగ్వాదం జరిగింది. అంబేద్కర్ భవన్ కు చేరుకున్న పవన్ అక్కడ ఉన్న వర్మను చూసి పలకరించి ఆయనతో లోపలికి తీసుకుని వెళ్లారు.

గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు

మొసలపల్లిలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతు సంక్షేమమే పరమావధిగా ప్రయోజనాలే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళికను చేపట్టి వారికి గిట్టుబాటు ధరలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ మహేష్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం అంబాజీపేట పరిధి మొసలపల్లి లో ధాన్యం విక్రయాలకు సంబంధించి రైతు వారిగా కల్లాలలో గోనె సంచుల్లో నింపుతున్న ప్రక్రియను పరిశీలించారు. గోనెసంచుల సరఫరాపై ఆరా తీసి, సంచుల్లో నింపిన ధాన్యం యొక్క తేమ శాతం మరియు నాణ్యతను తరుగు శాతాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి పలు ఇబ్బందులను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రైతు సేవా కేంద్రాల నందు వ్యవసాయ, రెవెన్యూ పౌరసరఫరాల ఇతర లైన్ డిపార్ట్మెంట్లు భాగస్వామ్యంతో ధాన్యం సేకరణ కేంద్రాలు పనిచేస్తున్నాయని, ధాన్యం నమూనాలను కొనుగోలు కేంద్రాలు అందించి తదనుగుణంగా గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు. రైతుల కష్టం దళారుల పాలు కాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రాలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసు కొని గిట్టుబాటు ధరలు పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సమస్యలు తలెత్తి నట్లయితే జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ సెల్‌ఫోన్ నెంబర్లు 8309432487, లేదా 9441692275 నెంబర్లలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు సంప్రదించి పరిష్కరించుకోవచ్చునన్నారు.

యుటిఎఫ్ శిక్షణా తరగతులు

శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - అమలాపురం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలకు జిల్లా కార్యాలయం నందు శుక్రవారం ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావుగా ప్రిన్సిపల్ వ్యవహరించారు. ఉపాధ్యాయులందరూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కషి చేయాలని, సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉండాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు కోరారు. అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించినప్పుడే సమాజ స్థాపన జరుగుతుందని అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్ తెలిపారు. ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు ఉపాధ్యాయుల కర్తవ్యం అనే అంశంపై రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, బదిలీల చట్టం, ఉపాధ్యాయుల పని పద్ధతులు సంబంధించి రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ హాజరైన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమాజ అభివద్ధికి సమాజ మార్పుకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు సమాజాన్ని అర్థం చేసుకొని అంకితభావంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ విధానాల వలన రోజురోజుకు విద్యా విధానంలో మార్పులు విద్యారంగా అభివృద్ధిని కుంటుపరుస్తున్నాయని తెలిపారు. సాల్ట్ పథకం ప్రపంచ బ్యాంకుతో ఒప్పందాల నేపథ్యంలో విద్యా రంగానికి నిధులు తగ్గింపు, ఉపాధ్యాయుల సంఖ్య కుదింపు తో రాబోయే కాలంలో విద్య బడుగు బలహీన వర్గాలకు దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ మెంబర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కుటుంబ సంక్షేమ పథక డైరెక్టర్లు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహన

అమలాపురంలో ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ దుర్గారావు దొర

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో శుక్రవారం వైద్యశాఖ అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. **అమలాపురం**: మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు పరిపూర్ణ మైన అవగాహనను పెంపొందించుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర ప్రజలకు పిలుపు నిచ్చారు . స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ప్రపంచ మలేరియా నిర్మూలన సభను నిర్వ హించారు. జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుంచి ముమ్మిడివరం గేటు వరకు అవగాహన ర్యాలీనీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు, మహిళా ఆరోగ్య కార్యక ర్తలు , ఆశా కార్యకర్తలు, మలేరియా ఫైలేరియా సిబ్బంది నర్సింగ్ విద్యార్థుల, ప్రభుత్వ వైద్యాధికారులు ఎంఎం.మణిదీప్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎన్‌వి.రామారావు, ఎస్ రాజబాబు , ఫైలేరియా సూపర్‌వైజర్ ఎస్.సత్య నారాయణ, హెల్త్ విజిటర్ ఎ.లక్ష్మి, జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది వై.ఆదినారాయణ, ఎఆర్‌ఎల్.నాగరాజు, రవి పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మలేరియా అంతం మనతోనే అని మనతో పాటు ప్రజాప్రతితులు, ప్రజలు, మీడియాను భాగస్వాములుగా చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ఎస్‌డి రత్నకుమారి అన్నారు. మలేరియా దినోత్సవం సందర్భంగా అంగర పి హెచ్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో ఆమెమాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు, హెల్త్ విజిటర్ టి. మేరీ మణి, ల్యాబ్ టెక్నీషియన్ అలీ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు. **అంబాజీపేట:** పరిశుభ్రత విషయంలో అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందని పిహెచ్‌సి వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు. అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా మలేరియా అంతం - మన పంతం, దోమకాటు-పెను ముప్పు, పరిశుభ్రత ఉంటే ఆరోగ్యం - లేకుంటే అనారోగ్యం, వేపాకు పొగ - దోమలకు సెగ, ఆరోగ్య నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు. **ఆలమూరు:** మలేరియా మహమ్మారి మనతోనే అంతం కావాలని పిహెచ్‌సి వైద్యాధికారి డి.సాయి కిషోర్ అన్నారు. మండలంలోని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్సిల ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ శుక్రవారం వారి సమక్షంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2007 ప్రపంచ ఆరోగ్య సమావేశంలో డబ్ల్యూహెచ్ఒ సభ్య దేశాలు ప్రతి ఏటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని ప్రారంభించాయన్నారు. మలేరియా నిర్మూలన దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి, ప్రపంచ విధానం నుండి సమాజ చర్య వరకు అన్ని స్థాయిలలో ప్రయత్నాలను తిరిగి శక్తివంతం చేయడానికి ఒక అట్టడుగు ప్రచారం అయిన 'మలేరియా ముగుస్తుంది మాతో' తిరిగి పెట్టుబడి పెట్టండి, తిరిగి ఊహించుకోండి, తిరిగి ప్రేరేపించండి" అనే ఆర్‌బిఎం, ఇతర భాగస్వాములతో చేరిందన్నారు. మలేరియా రహిత సమాజానికి మనం అందరం కలిసికట్టుగా పాటు పడదామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణఅధికారి కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి. సూర్యనారాయణ, రాజా అక్కుల, సిహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్ఎస్‌లు ప్రసాద్, మణి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** జిల్లా మలేరి యా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆదేశాలు మేరకు శుక్రవారం జి.వేమవరం, టి.కొత్తపల్లి, కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. కేశనకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారి రాజేష్ బాబు, సబ్ యూనిట్ అధికారి పి.రాజ్ కుమార్ పర్యవేక్షణలో కేశనకుర్రు పురవీధుల్లో దోమలను నిర్మూలిద్దాం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం. మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నగర పురవీధుల్లో నినాదాలు చేసుకొంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వెంకటేశ్వర్లు హెల్త్ సూపవైజర్ కె.రమేష్, ఎం.సూర్య కుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఆత్రేయపురం పిహెచ్‌సి వైద్యులు పి.సౌమ్య, హేమశ్రీ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఆత్రేయపురం తదితరు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్రభాలకుండా దోమలు వృద్ధిచేందకుండా మన పరిసరాలు శుభ్రత ఉంచుకుంటూ వ్యాధి నిర్ములన చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. **ఉప్పలగుప్తం:** అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని ఉప్పలగుప్తం పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.నాగార్జున అన్నారు. ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, జ్వరం వస్తే తప్పక రక్త పరీక్ష చేయించుకోవాలని పిహెచ్‌సిలో పూర్తి చికిత్స ఉచితంగా అందిస్తామని తెలిపారు. పిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **మామిడికుదురు:** అందరి సహకారంతో మలేరియా ను అంతం చేయవచ్చని వైద్యాధికారిణి కె.స్వర్ణలత అన్నారు మనతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వాములుగా చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నగరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ఒ సత్యవతి, పిహెచ్ ఎన్.విజయ కుమారి, సూపర్‌వైజర్ సత్యనారాయణ, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవ ర్యాలీ

పెదపల్లలో మలేరియా రహిత సమాజానికి నినాదాలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఉప్పలగుప్తంలో మలేరియా నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

కపిలేశ్వరపురం మండలం అంగరలో అవగాహనా ర్యాలీ

మామిడికుదురు మండలం నగరం పి హెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ

కేశనకుర్రు పి హెచ్ సి వద్ద మలేరియా దినోత్సవంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

కార్టూ'నిజం'

పంట కాలువపై ఆక్రమణలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

50 మీటర్ల వరకు ఆక్రమించిన షాపు యజమాని

ద్రాక్షారామంలో ఆక్రమణలు రోజురోజుకి పెరుగు తున్నాయి. వెంకటాయపాలెం నుంచి మార్కెట్ మీదుగా గాంధీనగర్ దళితవాడకు వచ్చే పంట కాలవపై సుమారు 200 ఎకరాలు ఆయకట్టు ఉంది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నుంచి వచ్చే ఈ పంట కాలపై పక్కనే గల విఘ్నేశ్వర హోమ్ నీడ్స్ కు చెందిన వ్యక్తి కాలువపై ఆక్రమణ చేయడమే గాక సుమారు 50 మీటర్లు కాంక్రీట్ చేయించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా పంట కాలువలు ఆక్రమం గురైతే పంటలు పండించేది ఎలా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట కాలవలో పూడిక తీయాలంటే కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే ఆక్రమణలు తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ రెవెన్యూ స్పందించి ఆక్రమణలను తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పదిలో టాపర్లకు అభినందన

ముమ్మిడివరం మండలంల విద్యార్థినిని సత్కరిస్తున్న డిఇఒ సలీమ్ బాషా

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం నందు శుక్రవారం ఎంఇఒ 1,2 గౌరీ శంకర్, ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో టెన్త్ పలితాల్లో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన టాపర్లగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు అభినందన సభ జరిగింది. ఈ అభినందన సత్కార సభలో డిఇఒ డాక్టర్ షేక్ సలీమ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన జంగం అనూష 582/600, ద్వితీయ స్థానంలో నిలిచిన విహెచ్ఎన్.సందీప్ 578/600, తృతీయ స్థానంలో ఎస్.వి.రవీంద్ర 576/600లు నిలిచారు. వీరిని తల్లిదండ్రుల సమక్షంలో డిఇఒడాక్టర్ భాషా చేతులు మీదుగా దుస్సాలువా కప్పి, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు సిహెచ్.పరిమళ(ముమ్మిడివరం), జి.ఉదయభాస్కర్ (కొత్తలంక), టివి.కృష్ణారెడ్డి, పి.రమణి కుమారిలతో పాటు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సిఆర్ఎంటి లు, పిటిఐలు, భవిత కేంద్రం ఐఇఆర్‌పిలు రమాదేవి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: ఇటీవల టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు సత్కరించారు మామిడికుదురులో నైనాల లితీష్ వర్ధన్ 582, మగటపల్లిలో దొడ్డ కుమార్ మణికంఠ 564, బొంతు దుర్గా సాయి శ్రీ 561, షేక్ అభిబ్ సానియా 558 మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమాల్లో నైనాల సత్య దుర్గాప్రసాద్ నయనాల కాశీ, ఈలి శ్రీనివాసరావు,కాండ్రేగుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

మామిడికుదురులో లితీష్ వర్ధన్‌ను సన్మానిస్తున్న నామన రాంబాబు

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం-చల్లపల్లి ప్రధాన రహదారిలో సరిపల్లి వద్ద సర్పంచ్ గెడ్డం స్వరూప రాణి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చవటపల్లి శ్రీనివాసరావు సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ద్వారా గత నాలుగు రోజులుగా ప్రయాణికులకు మజ్జిగను అందజేసి దాహార్తిని తీరుస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆ గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న 203 మంది కూలీలకు మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవరపల్లి తాతారావు,గెడ్డం సత్యనారాయణ, పరమట యోహాన్, పొలమూరి వెంకటేష్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఇంజే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ అందజేస్తున్న సురేష్ బాబు

నేరాలు ఘోరాలు

ఆందోళన చేస్తున్న యూనియన్ నాయకులు, కార్మికులు

గాయపడిన స్వర్ణకారుడు మృతి

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వర్ణకారుడు మృతి చెందాడు. దీంతో న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు కులసభ్యులు సెంటర్లో రాస్తారోకోకు దిగారు. స్థానికులు వివరాలు ప్రకారం మండపేట టిడ్కో కాలనీలో మావాలక్ష్మ సత్తిబాబు(40) నివాసం ఉంటున్నాడు. మండపేట రథం సెంటర్లో వెండి పట్టీల తయారీ కార్మికునిగా పని చేస్తున్నాడు. గురువారం ఎప్పటిలాగే పనికి వెళ్లాడు. రాత్రి పని ముగించుకుని రోడ్డు దాటుతుండగా సుమన్ అనే వ్యక్తి బైకుతో అతి వేగంగా వచ్చి సత్తిబాబును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సత్తిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సత్తిబాబు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. దీంతో సత్తిబాబు కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంగారు వర్తకుల సంఘం అధ్యక్షుడు సంకా శ్రీనివాస్ రంగా, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు వెదురుపర్తి రామకృష్ణ ప్రసాద్, కమ్మరి వెండి పనివార్ల సంఘం అధ్యక్షులు అడపా వాసు, వైసిపి నాయకుడు కొమ్ము రాంబాబు, పతివాడ రమణ ఆధ్వర్యంలో కలువపువ్వు సెంటర్లో మృతదేహంతో రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి రాస్తారోకో వద్దకు చేరుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలికి చేరుకున్న టౌన్ సిఐ సురేష్ ఆందోళన కారులతో మాట్లాడారు. హైదరాబాద్లో ఉన్న ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఫోన్లో సిఐతో మాట్లాడారు. జరిగిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సిఐ హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు రాస్తారోకో విరమించారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి గ్రామ శివారు బంగారయ్యపేట ఏలేరు వంతెన వద్ద శుక్రవారం సుమారు 60 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రత్తిపాడు, శంఖవరం మండలాల వైపు నుండి ఏలేరు కాలవ వెంబడి మృతదేహం కొట్టుకు వచ్చిందన్నారు. తెలుపు రంగు మీద నలుపు చారలు కలిగిన చొక్కా ధరించి 5,5 అడుగులు ఎత్తు, తెలుపు రంగు జుట్టు కలిగి ఉన్నట్టు తెలిపారు. వివరాలకు రౌతులపూడి పోలీస్ స్టేషన్ను 7075571014లో సంప్రదించాలని అన్నారు.

ఏడు ఇసుక లారీల స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

వంగలపూడి ఇసుక ర్యాంపు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఏడు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. సీతానగరం జివికె ఫంక్షన్ హాలు వద్ద ఏడు లారీలను గుర్తించారు. వాటిని పోలీస్స్టేషన్కు తరలించారు. వంగలపూడి ఇసుక ర్యాంపులో గురువారం రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా జోరుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు, రవాణాకు అనుమతి ఉంది. అయితే కొందరు నిబంధనలను ఉల్లంఘించి రాత్రిపూట కూడా భారీగా ఇసుకను తరలిస్తున్నారు. పట్టుబడిన లారీల్లో ఇసుక చిత్రాడ, విశాఖకు తరలించేందుకు సిద్ధం చేసినట్టు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

కోడిపందేలు ఆడుతున్న 26 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కోరుకొండ

ఎస్పి ఆదేశాలతో స్పెషల్ పార్టీ పోలీసులు కోడిపందేలా స్థావరంపై దాడి చేసి కోడిపందేలు ఆడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు కోరుకొండ ఎస్ఐ టి.శ్యామ్సుందర్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు మధురపూడి గ్రామ శివారున నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై దాడి చేవారు. నిందితుల నుంచి రూ.96,770 నగదు, 25 సెల్ ఫోన్లు, మూడు కార్లు, 20 బైక్లు, 3 కోళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఉప్పాడలో విగ్రహాల చోరీ

ప్రజాశక్తి-యు కొత్తపల్లి

ఉప్పాడ నాయకర్ కాలనీలో రామాలయంలో ఉత్సవ విగ్రహాలు చోరీకి గురయ్యాయి. గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ విగ్రహాలు అపహరించినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. గతేడాది మత్స్యకార గ్రామంలో ఈ ఆలయం నిర్మించినట్టు తెలిపారు. ఉప్పాడ గ్రామంలో నిత్యం చోరీలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యువకునిపై కత్తితో దాడి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్థలం విషయంలో ఒక యువకునిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన సంఘటన కాకినాడ రూరల్ మండలం ఎస్.అచ్యుతాపురంలో చోటుచేసుకుంది. ఇంద్రపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ రూరల్ మండలం ఎస్.అచ్యుతాపురంలోని చిన్న అంబేద్కర్ వీధిలో పక్కపక్కనే నివాసం ఉంటున్న కుక్కల నాని, పెంటి జాజి కుటుంబాల మధ్య స్థలం విషయంలో కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి. గతంలో కూడా స్థలం విషయంలోనే నానిపై జాజి దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఇంట్లో నిద్రిస్తున్న కుక్కల నానిపై జాజి కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలు పాలయ్యాడన్నారు. నానిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. సంఘటనా స్థలాన్ని కాకినాడ రూరల్ చైతన్య కృష్ణ పరిశీలించారు. ఇంద్రపాలెం పోలీసులు కేసు విచారణ చేపట్టారు.

ఉగ్రదాడికి నిరసనగా పలుచోట్ల ర్యాలీలు

అమలాపురంలో నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జమ్ముకాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా పలుచోట్ల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో యుటిఎఫ్ నాయకులు, ప్రజాసంఘాలు, ముస్లింలు తదితరులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మృతులకు నివాళులు అర్పించారు.

అమలాపురం: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం అమలాపురం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడి చాలా నీచమైన చర్య అని ఈ దాడిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖండిస్తోందన్నారు. మతాలు, దేశాలకు అతీతంగా దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అమలాపురం యుటిఎఫ్ హోం నుంచి స్థానిక గడియార స్తంభం సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పెంకే వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శులు వివిధ మండలాల నాయకులు హాజరయ్యారు. జన విజ్ఞానవేదిక జిల్లా బాధ్యులు డాక్టర్ ఇ. ఆర్.సుబ్రహ్మణ్యం, క్యాబ్ మొయినుద్దీన్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఉగ్రవాదం నశించాలి, మతసామరస్యం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

రామచంద్రపురం: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రామచంద్రపురం పట్టణంలో ప్రజాసంఘాలు శాంతి ర్యాలీ నిర్వహించారు. అమరులైన యాత్రికులకు నివాళిగా వివిధ వర్గాల నుండి పెద్ద ఎత్తునవ ఉద్ధతు తెలిపారు. శుక్రవారం రామచంద్రపురం పట్టణంలోని ప్రజా సంఘాలు, సెల్ఫోన్ షాపు వర్కర్స్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం సంఘాలు కలిసి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్నంలోని మెయిన్ రోడ్ నుండి మసీదు సెంటర్ మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ రామచంద్రపురం జామియా మసీదు ప్రాంగణంలో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం నమాజ్ పూర్తయిన అనంతరం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి అమాయకుల రక్తంతో జీవించే ఉగ్ర వాదం నశించాలని, శాంతి వికసించాలని నినాదాలు చేశారు. ఉగ్రవాదులు చేసిన దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో రామచంద్రపురం జెఎసి అధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్, ఫరీద్ అహ్మద్, రామచంద్రపురం జామియా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ కరీం, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యల ముస్లింలు పాల్గొన్నారు.

మామిడికుదురు: మామిడికుదురు షియా జామియా మసీదు నుంచి ఉగ్రవాదుల దాడిని నిరసింస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి, త్రివర్ణ ప్రతాకముతో శుక్రవారం ముస్లింలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమము లో ముస్లిం పెద్దలు అన్వర్ తహేర్ హుస్సేన్, నన్నేసా హుస్సేన్, సయ్యద్ రూహి, సులేమాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మండపేట: శుక్రవారం మధ్యాహ్నం ప్రార్ధనలు అనంతరం ముస్లిం ప్రతినిధులంతా శాంతి ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ నాయకులు ఇబ్రహీం షరీఫ్, పట్టణం లోని మసీదుల అధ్యక్షులు అల్తాఫ్, ఫారుఖ్ అలి, మౌలాలీ, అర్షి జమాతె ఇస్లామీ జిల్లా అధ్యక్షులు అమిర్, షరీఫ్, ఎపిజె చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మౌలానా, కరీం, హుస్సేన్, షహిద్, కమాల్, మస్జిద్ కమీటి సభ్యులు, జమాత్ ఇస్లామీ సభ్యులు, హిందు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడికి నిరసనగా అంబాజీపేట మసీదులో శుక్రవారం జుమా నమాజ్ తర్వాత ఇందాదుల్ ముస్లి మీన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు రెండు నిమిషములో మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్ ఆరిఫ్, ఇస్మాయిల్, డాక్టర్ సురాజ్, ఆజాద్, డాక్టర్ వల్లి, డాక్టర్ యూనిస్, కరీముల్లా,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరం: పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా కె.గంగవరం మండలంలోని మెయిన్ రోడ్ సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: ఉగ్రవాదం నశించాలంటూ ఆత్రేయపురం మహాత్మా గాంధీ విద్యార్థులు శుక్రవారం గ్రామం అంతా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. పహల్ గామ్ లోని ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పిఎస్.రాజు, ప్రిన్సిపల్ బివిఆర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థు లు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: పహల్గామ్లోఉగ్రదాడిని ముమ్మిడివరం నజరుల్ యమానీన జామావుల్ మసిద్ తీవ్రంగా ఖండించింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మసిద్ లో శుక్రవారం ముస్లిం సోదరులు నమాజ్ సందర్భంగా నల్ల రిబ్బన్ల దరించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్మమంలో మసిద్ కమిటీ అధ్యక్షుడు ఎంఎ.గౌస్ బాషా, పలువురు ముస్లిం లు పాల్గొన్నారు.

అంబాజీపేట మసీదు వద్ద ముస్లింలు ప్రార్థనలు

పి.గన్నవరం: ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దారుణ దాడిని కూటమి శ్రేణులు తీవ్రంగా ఖండించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో కూటమి నాయకులతో కలసి మానవహారంగా ఏర్పడి ఉగ్ర వాదాన్ని ఖండిస్తూ అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఛైర్మన్ నామన రాంబాబు, నియోజకవర్గ కో కన్వినర్ డివివి.సత్యనారాయణ, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఆదిమూలం సూరయ్య కాపు, కూటమి శ్రేణులు, నాయకులు, వీర మహిళలు, పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఆలమూరు: పర్యాటకులపై ఉగ్రదాడి పిరికి బంధ చర్యని, అసువులు బాసిన వారికి జనసేన ఘనమైన నివాళి అర్పిస్తుందని కొత్తపేట నియోజకవర్గ ఆ పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం ఆలమూరులో నల్ల కండువాలను ధరించి శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బారీ ర్యాలీ నిర్వహించారు జనసేన పార్టీ శ్రేణులు నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో మౌన దీక్ష, రావుపాలెంలో కొవ్వొత్తులతో ర్యాలీ, ఆలమూరులో నల్ల కండువాలతో ఉగ్రదాడికి నిరసనగా భారీ ర్యాలీ చేపట్టి మానవహారం చేపట్టామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో జనసేన నాయకులు

రామచంద్రపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

పి.గన్నవరం మూడురోడ్ల సెంటర్లో కూటమి శ్రేణుల మానవహారం

మండపేటలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ఆత్రేయపురం బస్టాండ్ ఆవరణలో విద్యార్థుల మానవహారం

టెన్త్లో 555 మార్కులు సాధించిన యర్రంశెట్టి చైతన్యకు నగదు అందిస్తున్న పలువురు

బలుసు వసుంధరా దేవికి ఘన నివాళి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర, పడమర ఖండ్రిక పిహెచ్సి ఆవరణలో బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ అధినేత, ఎన్ఆర్ఐ డాక్టర్ బలుసు సుబ్బారావు ఏర్పాటు చేసిన నూతన బ్లాక్ వద్ద శుక్రవారం బలుసు వసుంధరా దేవి ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బలుసు జానకి రామయ్య, వసుంధరాదేవి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం పడమర ఖండ్రిక చెందిన ఆశా కార్యకర్త యర్రంశెట్టి వీర వెంకట వరలక్ష్మి కుమార్తె చైతన్య 10 వ తరగతి లో 555 మార్కులు సాధించింది. విద్యార్థినిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి రూ.5 వేలు నగదను అందజేశారు. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

వేసవి విద్యా శిక్షణా తరగతుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

స్థానిక పాలడుగు సత్యవతి చంద్రమౌళి జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిక్షణా తరగతులను రామచంద్రపురం డివిజన్ ఉపవిద్యా శాఖాధికారి పి. రామలక్ష్మణమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పలు అంశాల్లో నైపుణ్యాలనుపెంపొందించుకోవాలన్నారు. 15 రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా మండల విద్యాశాఖాధికారి సిహెచ్. సోమిరెడ్డి, కన్వీనర్ గా పడాల రామచంద్ర రెడ్డి వ్యవహరిస్తుండగా, పాఠశాల హెచ్ఎం వివికె.మండేశ్వరరావు కార్యక్ర మాన్ని పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎన్సీ రామానుజం తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు శాఖా గ్రంథాలయములో ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ శిబిరంలో పాఠశాలల విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కథలు చెప్పడం, చిత్రలేఖనం,కథలు చదివించడం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు గ్రంథాలయ పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఆయుర్వేద నిలయం పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు. పలు అంశాలను గురించి ఆయన తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా ఆయుర్వేద ఎండి ద్వి భాష్యం శ్రీరామ్మూర్తి కలెక్టర్కరు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్డిఒ పి.శ్రీకర్, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఇన్ఛార్జి డిఎల్పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, ఆయుర్వేద సంస్థ కోఆర్డినేటర్ పి.ఆర్.కష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

7న రెవెన్యూ, సర్వే ఉద్యోగులకు క్విజ్

ప్రజాశక్తి - కొత్తపేట

కలెక్టర్, జెసి సారథ్యంలో రెవెన్యూ, సర్వే ఉద్యోగులకు ముఖ్యమైన చట్టాల పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మే 7న రెవెన్యూ క్విజ్ నిర్వహించేందుకు నిర్ణయించారని ఆర్డిఒ పి.శ్రీకర్ తెలిపారు. అందులో భాగంగా రెవెన్యూ డివిజన్లలోని మండల స్థాయిలో రెవెన్యూ, సర్వే విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో, జిల్లా యంత్రాంగం శుక్రవారం రాత పరీక్ష నిర్వహించారు కొత్తపేట డివిజన్ పరిధిలో గల అన్నీ మండలాలలో ఉన్న తహశీల్దార్ కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, అందరూ ఉత్సాహవంతముగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు.

రెవెన్యూ ఉద్యోగులకు టాలెంట్ టెస్ట్

ఆలమూరు: కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధి 24 సచివాలయాల్లోను, మండల రెవెన్యూ కార్యాలయంలోనూ పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులకు తహశీల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బరాజు ఆధ్వర్యంలో శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వీఆర్వోలు గ్రామ సర్వేర్లు, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి టాలెంట్ టెస్ట్ స్థానిక బొబ్బ జయశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ పూర్తిగా రెవెన్యూ విభాగానికి సంబంధించి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాయమ్మ, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండల కేంద్రం ఆత్రేయ పురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాలలో శుక్రవారం తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే అంశాలపై విఆర్ఒలు, సర్వేయర్లకు నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామచంద్ర మూర్తి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ డిఎల్పిఒ ఎ.రాజు

తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

పల్లెల్లో శివారు నివాస ప్రాంతాల ప్రజలకు ఏటువంటి త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇన్ఛార్జి డిఎల్పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఎస్.రవికుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో వారు ఆర్డబ్ల్యూఎస్ ఎఇ పి.పద్మ సమక్షంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి సరఫరా విభాగంలో ఏ విధమైన అలసత్వం తగదన్నారు. నీటి సరఫరా గొట్టాలు పగిలి వధాగా మీరు నీరు పోవడం వంటివి వెంటనే అరికట్టాలన్నారు. అలాగే సరఫరా లైన్లో కొందరు స్వలాభం కోసం మోటార్ పంపు చెట్లను ఏర్పాటు చేసుకుని శివారు ప్రాంతాలకు తాగునీరు అందకుండా చేసినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటరత్నం, విజయ రెడ్డి, సాయి ప్రసాద్, వీర్రాజు, వెంకట్ రెడ్డి, అయ్యన్న, మోక్షంజలి, వీరమాత, వేణి, శబరి, హరే రామ్ రెడ్డి, నవీన్, పద్మావతి, వీరన్న చౌదరి, రాంబాబు, సుభాష్ పోలరాజు, తదితరులు పాల్గొన్నారు.

గంటి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్, జగ్జీవన్రామ్ జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - కొత్తపేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్. భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ జయంతి ఉత్సవాలను గంటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడుతూ అంబేద్కర్, జగ్జీవన్రామ్ భారతదేశానికి లభించిన ఆణిముత్యాలుగా కొనియాడారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. గంటి గ్రామ అరుంధతి పేట వాసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్ఆర్పిఎస్ నాయకులు కముజు శ్రీనువాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కొమర రాఘవ, గంధం ఏకాబు, పిప్పర బాబాజీ, గూనపాటి నరసింహమూర్తి, గూనపాటి రమేష్, గూనపాటి సత్తి బాబు, గూనపాటి రాజు, గూనపాటి శివ, గూనపాటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం సికింద్రాబాద్ చెందిన పి రాఘవేంద్ర పవన్వర్మ, హిమనీ దంపతులు రూ.50,116 విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాద్ తో పాటు స్వామివారి చిత్రపటం అందజేశారు..

సత్యదేవుని ఆదాయం రూ.1.26 కోట్లు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి వారికి హుండీల కానుకలు లెక్కింపు ద్వారా రూ.1,26,,07,501 ఆదాయం లభించింది. శుక్రవారం కొండపైన ఇఒ వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐవి.రోహిత్ సమక్షంలో అధికారులు 28 రోజుల్లో వచ్చిన వివిధ హుండీలలో యాత్రికులు వేసిన కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఒ కొండలరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ఎన్సిసి క్యాడెట్లకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయలో 18 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి క్యాడెట్లకు ఆరోగ్య పరిరక్షణపై శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వాసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఎ.విజయలక్ష్మి క్యాడెట్లకు హెచ్పివి వ్యాక్సిన్, హై రిస్క్ రోమన్ పాపిల్లోమా వైరస్, సర్వికల్ క్యాన్సర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శరీర ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ మేజర్ కె.మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో 'జలజీవన్' పనులకు చేస్తున్న తవ్వకాలు

యర్రపోతవరంలో కొనసాగుతున్న జలజీవన్ పనులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన జలజీవన్ మిషన్ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. కె. గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం గ్రామంలో దళితవాడలకు నేటికీ మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో దళితవాడల గ్రామాన్ని తాగునీరు శీర్షికన వార్త ప్రచురిత మైంది. దీంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దళితవాహన సందర్శించి జలజీవన్ మిషన్ పనులకు ఆదేశించారు. ఇంటింటికి పైపులైన్ వేసేందుకు ప్రస్తుతం తవ్వకం పనులు కొనసాగుతున్నాయి. పైపులైను పనులు కొనసాగించి వాటికి మెయిన్ లైన్ నుండి కనెక్షన్ ఇచ్చి దళితవాడకు తాగునీటిని పునరుద్ధరిస్తామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలియజేశారు.

ఉచిత విద్యా ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - ఆలమూరు

2025 26 ఏడాదికి గాను మండల విద్యా వనరుల శాఖ పేద విద్యార్థులకు ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాలకు శుక్రవారం ఎంఇఒలు బి.అప్పాజీ, పివి.సుబ్బరాజు లు ప్రత్యేక షెడ్యూల్ విడుదల చేశారు. సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధి 19 ప్రైవేటు పాఠశాల్లో ఒకటవ తరగతిలో 25 శాతం పేద తరగతికి చెందిన విద్యార్థులు విద్య నభ్యసించేందుకు దరఖాస్తు చేసుకునేందుకు వివరాలు వెల్లడించారు. ఈనెల 28 నుండి మే నెల 15 వరకు పాఠశాలలను ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకుని రిజిస్టర్ కావాలన్నారు. మొదటి దఫా లాటరీ రిజల్ట్స్ మే నెల 21 నుంచి 24 వరకు వెలువడతాయన్నారు. వీటికి జూన్ 2న నిజ నిర్ధారణతో పాటు అడ్మిషన్స్ జరుగుతాయన్నారు. తిరిగి జూన్ 6న రెండవ దఫా లాటరీ రిజల్ట్స్ విడుదల చేసి జూన్ 12న నిజ నిదారణ తో పాటు విద్యార్థుల అడ్మిషన్స్ జరుగుతాయన్నారు. అనుమానాల నివత్తి కొరకు మండల విద్య వనరుల శాఖలో సంప్రదించాలన్నారు. అలాగే సిఆర్ఎంటి జీ.శ్రీను 7801011144 సెల్ నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

క్రీడా పోటీల్లో వికలాంగ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలలో జిల్లా వికలాంగ విద్యార్థులు ప్రతిభ చాటడం హర్షణీయమని డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల వనరుల కేంద్రంలో శుక్రవారం మండల విద్యా శాఖ అధికారులు గౌరీ శంకర్, ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో క్రీడాకారుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సభకు డిఇఒ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భాగంగా ఇటీవల జరిగిన వికలాంగుల క్రీడా పోటీలలో 50 మీటర్ల పరుగు పోటీలో యాంద్ర జాహ్నవి (రజత పతకం) (లుటుకుర్రు), అదేవిధంగా బోసిగేమ్లో జానారేఖ చంద్రమౌళి, వెంకట్లు బోసి(కాంశ్యపతకం)(మామిడికుదురు) లభించిందన్నారు. యస్.వీర వెంకట గౌతమ్.100, 200మీటర్ల పరుగు పోటీలలో ఎస్.వీరవెంకట గౌతమ్ (రజత పతకం) (కొత్తలంక) సాధించగా, వీరి ప్రతిభను కొనియాడుతూ ప్రత్యేక జ్ఞాపికను బహూకరించి సత్కరించారు. అలాగే కోచ్ ఎన్.హిమబిందు, ఎన్.వెంకటేశ్వర రావు, జి.సురేష్ల కషిని డిఇఒ ప్రశంసించి, వారికి ప్రత్యేకంగా జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయ కర్త ఎంవివి.సత్యనారాయణ, ఐఇఆర్టిలు, శిక్షణ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఈ - శ్రమ్తో కార్మికుల సంక్షేమానికి భద్రత

ప్రజాశక్తి - అమలాపురం

కార్మికుల సంక్షేమానికి భద్రతకు వెనుదన్నుగా ఈ-శ్రమ్ నిలుస్తుందని జిల్లా సహాయ కార్మిక శాఖ కమిషనర్ టి.నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 16-50 ఏళ్ల మధ్య వయసు కలిగిన భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇటుక, సున్నపు బట్టి కార్మికులు, మత్స్య కారులు, కుమ్మరి, స్వర్ణకారులు, చర్మకారులు, రజకులు, ఉపాధి కూలీలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ వర్కర్లు, మధ్యాహ్న భోజన పథక వర్కర్లు, ఇళ్లల్లో పని చేసేవారు, వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, కల్లుగీత కార్మికులు, రిక్షా కార్మికులు, కళాకారులు, బీడీ కార్మికులు, చెత్త సేకరించే వారు, దుకాణాలు సంస్థల్లో పని చేసే కార్మికులు, వలస కార్మికులు, ఇఎస్ఐ, ఇపిఎఫ్ సభ్యత్వం లేని వారు ఇందుకు అర్హులన్నారు. ఈ కార్డు పొందేందుకు ఈ-శ్రమ్ నమోదుకు ఎటువంటి ఖర్చు లేదని పైగా ఆటో రెన్యూవల్ సదుపాయం వల్ల రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు.

ప్రకటన

నా తాలూకు స్థిరాస్తి లింకు డాక్యుమెంటు నెం. 1326/1985 సామర్లకోట సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రియ దస్తావేజు ది. 08-4-2025వ తేదీన నా యింటి నుండి అనగా డోరు నెం. 69-3-15/డి2 గైగోలుపాడు నుండి సర్పవరం జంక్షనుకు జిరాక్సు కొరకు వచ్చుచుండగా మార్గ మధ్యములో పడిపోయినది. కనుక యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల నాకు అందజేయగలరు. అందుకు తగిన బహుమతి యివ్వబడును.

నా చిరునామా: **దోకిపర్తి సత్య దినకర్**
S/o. శ్రీ రామాంజనేయులు
డోరు నెం. 69-3-15/డి2, గైగోలుపాడు
కాకినాడ మండలం, సెల్: 8885550975

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ గ్రామం, కాపురస్తులు **యండమూరి భాగ్యలక్ష్మి**, W/o. నూకరాజు అను నేను యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.

నా ఆస్తికి సంబంధించిన **దస్తావేజు నెం. 3866/1995** మరియు రెండవ **దస్తావేజు నెం.2161/2000**లను నా వారసులకు రాయాలనే ఉద్దేశంతో ది.03-04-2025 తేదీనాడు కాకినాడ సబ్- రిజిష్టర్ ఆఫీస్కు వెళ్లేటప్పుడు మార్గమధ్యలో పడిపోయాయి. ఎంత వెతికినను దొరకలేదు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

యండమూరి భాగ్యలక్ష్మి, W/o. నూకరాజు,
డో.నెం. 30-8-27, రంగయ్య నాయుడు వారి వీధి,
కాకినాడ. సెల్: 8885147117